
మన్సూరాబాద్‌లో హోలీ సంబరాలలో పాల్గొన్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి


హయత్‌నగర్ పాతబస్తీలో ..


కుటుంబసభ్యులతో వేడుకల్లో పాల్గొన్న నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ


ఎల్‌బీనగర్ కాలనీలో..


తన నివాసంలో హోలీ సంబరాలలో పాల్గొన్న ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


మూసారాంబాగ్‌లో కాలనీ వాసులు

రంగుల సంబరం

- ఉత్సాహంగా హోలీ వేడుకలు
- సందడి చేసిన యువత

దిల్‌సుఖ్‌నగర్: మలక్‌పేట నియోజకవర్గంలోని పలుప్రాంతాల్లో ఆదివారం హోలీసంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఒకనొకరురంగులు చల్లుకుంటూ, యువకులు రోడ్లు, కాలనీలు రంగులమయంగా మారిపోయాయి. చిన్నారులు, యువతీ యువకులు, పెద్దలు, మహిళలు రంగులతో ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య హోలీని సంబరాలను జరుపుకుకున్నారు.

- దిల్‌సుఖ్‌నగర్, ఆర్‌కేపురం, మలక్‌పేట, ఐఎస్ సదన్, సరూర్‌నగర్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం వరకు హోలీ నిర్వహించారు.
- కుల, మత, ప్రాంత, లింగ బేధం లేకుండా చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా హోలీసందర్భంగా అందరూ ఒకరినొకరు అభినందించుకుని గులామ్ జల్లుకున్నారు. కంజర,డప్పులు వాయిస్తూ 'హోలీ ఆయారే...ఆయే...' అంటూ ఆటపాటలతో నగరం రంగులతో వెలిగిపోయింది. ఉ. 7 గంటల నుంచి మ.2 గంటల వరకు వీధుల్లో యువత రంగులు వెదజల్లుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాలనీల ప్రజలు అన్నీ మరి చి కాసేపు హాయిగా ఆనందంలో మునిగిపోయారు.
- హోలీ పండుగ ఆర్‌కేపురం, మూసారాంబాగ్, కొత్తపేట్ తదితర ప్రాంతాలలో ఉదయం నుంచే హోలీ సంబరాలు అంబరాన్ని అంటుకున్నాయి. చిన్నా, పెద్ద, ఆడ, మగ తేడాలు మరిచి ఒకరినొకరు అభినందించుకుంటూ వీధుల్లో నృత్యం చేశారు. పలు ప్రాంతాల్లో యువతీ యువకులు హోలీ సంబరాలు జరుపుతూ తెలంగాణ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేయడం గమనార్హం.
- రంగుల పండుగ హోలీని పలు వర్గాల ప్రజలు ఆనందంహేలతో జరుపుకోగా మరికొంతమంది పండుగను పురస్కరించుకుని పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. స్త్రీలు, పురుషులు, చిన్న, పెద్ద, వృద్ధులు తారతమ్యం మరిచి అందరూ ఆనందోత్సాహాల మధ్య ఆటపాటలతో వేడుకలు జరుపుకున్నారు. ద్విచక్రవాహనాలపై తిరుగుతూ రంగులు జల్లుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తంచేసుకున్నారు.

ఆగని మద్యం విక్రయాలు

- ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలు ముగిసినప్పటికీ మద్యం విక్రయాలు మాత్రం ఆగలేదు. పోలీసు అధికారులు నిబంధనలు విధించినప్పటికీ వాటిని ఖాతరు చేయకుండా అక్రమంగా మద్యం విక్రయాలు చోటు చేసుకోవడం గమనార్హం. స్థానికంగా ఎక్సైజ్ కార్యాలయం ఉన్నప్పటికీ అధికారులు మద్యం అమ్మకాలపై దృష్టి సారించకపోవడం శోచనీయం.
- హోలీని పురస్కరించుకుని అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించి పరిస్థితి సమీక్షించారు.

మలక్‌పేట: నియోజకవర్గ పరిధిలో సోమవారం హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సీనియర్ నేతలు బొక్క గోవర్ధన్‌రెడ్డి, దండెం రాజశేఖర్‌రెడ్డి, గోవుల రాములు ఆధ్వర్యంలో మూసారంబాగ్ ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీ పార్కులో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. వసంత రుతువు ఆగమనంతో వచ్చే తొలి వేడుక హోలీ అని, చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా సంతోషంగా హోలీ పండుగ జరుపుకుంటారన్నారు. స్థానిక పార్కులో ఏర్పాటు చేసిన హోలీ వేడుకల్లో కాలనీవాసులు పాల్గొని తీన్మార్ డ్యాన్స్‌లతో జరుపుకున్నారు. రంగులు పులుముకుని శుభాకాంక్షలు తెలియజేశారు. శాలివాహననగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతుల మాణిక్‌రెడ్డి, జిట్ట సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీ పార్కులో కాలనీవాసులు, యువత


లింగోజిగూడలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి


ఓల్డ్‌మలక్‌పేటలో వేడుకల్లో పాల్గొన్న పలు పార్టీల నాయకులు




సాయినగర్‌లో..


ఎల్‌బీనగర్‌లో ..


ఆర్‌కేపురంలో హోలీ వేడుకలలో పాల్గొన్న ఉపేందర్‌రెడ్డి తదితరులు


కొత్తపేటలో జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులతో కలసి వేడుకల్లో పాల్గొన్న కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్..


నాగోలు జయపురి కాలనీ భాగ్య ఎన్‌క్లేవ్‌లో చిన్నారులు


దిలుసుఖ్‌నగర్ సాయిబాబా ఆలయం ముందు..


నాగోలు పారిశుధ్య కార్మికులతో కలసి వేడుకల్లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా..






హస్తినాపురం అగ్రికల్చర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, అంజిరెడ్డి, సాయిరాంనగర్ కాలనీ గణేష్ పార్కులో , చంపాపేట మాధవనగర్ కాలనీలో ..

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం..

నాగోలు: డివిజన్ పరిధిలోని బండ్లగూడలోని శ్రీ కంఠమహేశ్వర శివపంచాయతన వన మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండ్లగూడ గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని అమ్మావారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు చెరుకు జంగయ్య గౌడ్, మెట్టు శంకరయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు రుద్రగోని పాండు గౌడ్, లక్ష్మీబాయి గౌడ్, సుర్వీ ప్రమీల గౌడ్, చెరుకు బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేటలో 13.3 లీటర్ల మద్యం పట్టుకున్న పోలీసులు


పట్టుబడిన మద్యం సీసాలతో నిందితుడు

మలక్‌పేట: అక్రమంగా మద్యం అమ్ముతున్న ఓ వ్యక్తిని మలక్‌పేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 13.3 లీటర్ల మద్యం, నగదు, సెల్ స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నవీన్ తెలిపిన వివరాలు.. యాదయ్య(50) అనే వ్యక్తి అక్బర్‌బాగ్ డివిజన్ ప్రొఫెసర్స్ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. హోలీ పండుగ సందర్భంగా వైన్స్‌షాప్‌లు బంద్ పెట్టిన కారణంగా ముందుగా మద్యం కొని పెట్టుకున్నాడు. సోమవారం ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని సోదాలు నిర్వహించగా అతని వద్ద 13.3 లీటర్ల మద్యం (మెన్షన్ హౌజ్, ఐబీ, ఎంసీ, ఓసీ క్వాటర్ సీసాలు) దొరికింది. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే బలాల



మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్‌లో సోమవారం మాజీద్ తురబీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, మాజీ కార్పొరేటర్ మహ్మద్ అస్లాం హాజరయ్యారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇఫ్తార్‌లో ఎంఐఎం నాయకులు ఇలియాస్, బాబా, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డుల ప్రదానం


అవార్డు అందుకుంటున్న డాక్టర్ శ్రీదేవి వర్రే

చార్మినార్: వరల్డ్ నేషనల్ చాప్టర్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ సిటీ కాలేజీకి చెందిన జంతు శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి వర్రే మహిళా సాధికారత అవార్డును అందుకున్నారు. ఇటీవల కాలేజీలో మూడు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ మహిళా సదస్సులో ప్రొఫెసర్ విజయ ఖాదర్, డాక్టర్ అనురాధ, లక్ష్మి, డాక్టర్ రుక్మిణీ, డాక్టర్ సుజాత తదితరులకు ఈ అవార్డులను అందజేశారు. ఇందులో ప్రభుత్వ సిటీ కాలేజీకి చెందిన డాక్టర్ శ్రీదేవీ కూడా ఉన్నారు. వరల్డ్ నేషనల్ చాప్టర్ ఇండియా అధ్యక్షురాలు ప్రొఫెసర్ ఖైసర్ జమీల్, సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్ ఈ అవార్డులను అందజేశారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు


పూజలలో పాల్గొన్న బీజేపీ నేతలు ఈటల రాజేందర్, డీకే అరుణ, వంగా మధుసూదన్‌రెడ్డి

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్‌లోని హరిహరక్షేత్ర అయ్యప్ప దేవాలయం 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజలు ముగిశాయి. ఆలయ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ వంగా మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఐదురోజుల పాటు వైభవంగా నిర్వహించారు. చివరిరోజు ఆదివారం రోజు రాత్రి పదునెట్టాంబడి మహా పడి పూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు డీకే అరుణ, ఈటెల రాజేందర్‌లు పాల్గొని పూజలు చేశారు. ఆలయకమిటీ చైర్మన్ వంగా చంద్రారెడ్డి, ప్రధాన కార్యర్శి గడ్డం మంగారెడ్డి, డైరెక్టర్లు మల్లికార్జున గుప్తా, లంకల రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతుబజార్లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా లోకల్ 11, వంకాయ 18, బెండ 45, పచ్చిమిర్చి 45, కాకర 45, బీర 35, క్యాలీ ఫ్లవర్ 18, క్యాబేజీ 19, క్యారెట్ 19. దొండ 28, ఆలు 25, ఉల్లి 19, గోకర 35, దోస 18, సొర 9, పొట్ల 13, అరటి 09, చిక్కుడు 50, అర్వి 35, మునగ 28, చిలగడదుంప 60, బీట్‌రూట్ 19, కీర 23, ఫ్రెంచ్ బీన్స్ 50, కాప్సికమ్ 70. ఈధరలు మంగళవారం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

పాతబస్తీలో సందడే.. సందడి

చార్మినార్: చార్మినార్ పరిసరాలు సోమవారం సందర్శకులతో కిటకిటలాడాయి. ఓవైపు రంజాన్ మార్కెట్ కొనసాగుతుండగా..మరోవైపు సెలవు రోజు కావడంతో ఉదయం నుంచి చార్మినార్ కట్టడంతో పాటు మక్కా మసీదు, చౌమహల్లా ప్యాలెస్, సాలార్‌జంగ్ మ్యూజియం, జూపార్కు తదితర పర్యాటక ప్రాంతాలన్నీ సందర్శకులతో కళకళలాడాయి. చార్మినార్ కట్టడం వద్ద రోజంతా పర్యాటకుల సందడి కనిపించింది. ముస్లింలు రంజాన్ షాపింగ్ చేయగా.. కొంతమంది భక్తులు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యాటకుల సంఖ్య పెరగడంతో చిరు వ్యాపారాలు కూడా జోరుగా కొనసాగాయి.


చార్మినార్‌లో వినియోగదారులతో కిక్కిరిసిన రంజాన్ మార్కెట్

ప్రతిఒక్కరూ ధర్మాన్ని ఆచరించాలి

శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానందస్వామి

- సనాతన వేదాంత జ్ఞానసభలు ప్రారంభం
- వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన పీఠాధిపతులు


సభలో ప్రసంగిస్తున్న వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానందస్వామి

బడంగ్‌పేట్: మానవులు ధర్మబద్ధులుగా మెలగాలని, ధర్మాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని శ్రీవ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామి బోధించారు. జనన, మరణాలు లేని పరబ్రహ్మాన్ని తెలుసుకోవడమే సనాతన ధర్మమని తెలిపారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ ఎస్వీఆర్ గార్డెన్‌లో 98వ సనాతన వేదాంత జ్ఞానసభలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పరిపూర్ణానందస్వామి మాట్లాడుతూ.. ధర్మక్షేత్రే.. కురుక్షేత్రే అనే పదాలతో గీత ప్రారంభమైందని, ప్రతిఒక్కరూ ధర్మాన్ని ఆచరించాలని కోరారు. తల్లిదండ్రులు, గురువు, భగవంతుడి సేవలో తరించాలన్నారు. యజ్ఞాలు, దాన ధర్మాలు మానవుల విధి అని, అందరూ తప్పక ఆచరించాలని సూచించారు. సభలో భగవద్గీత ఆరు అధ్యాయాలు పారాయణం చేశారు. వాటి సారాంశాన్ని భక్తులకు వివరించారు. అనంతరం పలువురు పీఠాధిపతులు ఉపన్యసించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పీఠాధిపతులు, మఠాధిపతులు ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం కుబేర యజ్ఞం చేశారు. అనంతరం శ్రీనివాస్, సుప్రియ దంపతులు శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు.


శివపార్వతుల కల్యాణం

కార్యక్రమానికి విచ్చేసిన మాజీ డీజీపీ అరవింద్‌రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ పరమాత్మానందగిరి స్వామి, శ్రీ శుద్ధ చైతన్యానందగిరి స్వామి, అసంగానందగిరి స్వామి, విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు డా.కసిరెడ్డి వెంకటరెడ్డి, కవయిత్రి బొప్పన అరుణాదేవి, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు లక్ష్మణ్‌గుప్తా, కన్వీనర్ పాండుగుప్తా, మీడియా కన్వీనర్ కె.వెంకటేశ్ పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9666021515 9505507616 9912220363 9912220365